
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక





ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 234 | బుధవారం 7 మే 2025 | పేజీలు : 4 | వెల : 3/-

# OPERATION SINDOOR




## వంద మంది ఉగ్రవాదులు హతం

## పాకిస్థాన్‌పై భారత్ మెరుపుదాడులు



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి (అంకుశం, ఢిల్లీ, మే 7):**
పహల్గాం ఉగ్రదాడితో భారత్, పాక్‌ల మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఉగ్రదాడికి భారత్ ప్రతీకార చర్యలు చేపట్టింది. మంగళవారం అర్ధరాత్రి దాటాక గంటలకు 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్ లోని ఉగ్రస్థావరాలపై భారత సైన్యం మెరుపు దాడులు చేపట్టింది. భారత ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, నేవీ బలగాలు సంయుక్తంగా ఈ దాడిని నిర్వహించాయి. మిస్సైళ్లతో లక్ష్యాలపై విరుచుకుపడ్డాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్‌తో పాటు పాకిస్థాన్‌లోని ఉగ్ర మౌలిక సదుపాయాలను ధ్వంసం చేశాయి. భారత్‌పై సీమాంతర ఉగ్రదాడులకు కుట్రపన్నినట్లు భావిస్తున్న మొత్తం తొమ్మిది స్థావరాలపై ఆర్మీ దాడులు చేపట్టింది. పూర్తి కచ్చితత్వంతో దాడులు చేసినట్లు పేర్కొంది. ఉద్రిక్త పరిస్థితులకు తావులేకుండా.. పాక్ సైనిక సదుపాయాలపై ఎక్కడా దాడులు చేపట్టలేదని భారత ప్రభుత్వం పేర్కొంది. దేశ వ్యాప్తంగా బుధవారం కేంద్ర ప్రభుత్వం మాక్ డ్రిల్స్ నిర్వహించనున్న వేళ ఈ దాడులు చేయడంతో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఆపరేషన్ సిందూర్‌పై పలువురు కేంద్ర మంత్రులు, ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా స్పందిస్తున్నారు. 'ఆపరేషన్ సిందూర్' అనంతరం 'భారత్ మాతా కీ జై' పేరుతో పలువురు కేంద్ర మంత్రులు, ప్రముఖులు సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్నారు. పహల్గాం దాడికి బాధ్యులను జవాబుదారీగా ఉంచేందుకు కట్టుబడి ఉన్నామని భారత్ వెల్లడించింది. దాడులకు సంబంధించి పూర్తి వివరాలను త్వరలో వెల్లడిస్తామని రక్షణశాఖ ప్రకటించింది. భారత ప్రభుత్వం ప్రకటన అనంతరం ఇండియన్ ఆర్మీ స్పందించింది. 'న్యాయం జరిగింది' అని ఎక్స్‌లో పోస్టు చేసింది. మెరుపు దాడులకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో - మిగతా2లో


# ఏపీ ప్రభుత్వానికి అద్భుతమైన ఆలోచన



- ఇక్కడి ఆర్టీజీఎస్ లాంటి వ్యవస్థలు ప్రభుత్వాలకు అవసరం
- స్విట్జర్లాండ్ రాయబారి మాయా టిస్సాఫీ
- ఆర్టీజీఎస్ ను సందర్శించిన స్విట్జర్లాండ్ ప్రతినిధులు
- ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య ఈ సంస్థ ఒక వారధిలా వ్యవహరిస్తూ ప్రభుత్వ ఫలాలు ప్రజలకు ఎలాంటి అడ్డంకులు లేకుండా చేరేలా ఈ సంస్థ పనిచేస్తోంది

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్న రియల్ టైమ్ గవర్నె న్స్ సొసైటీ వ్యవస్థ అద్భుతమని, ప్రభుత్వాలకు ఇలాంటి వ్యవస్థల అవసరం ఎంతో ఉందని స్విట్జర్లాండ్ రాయబారి మాయా టిస్సాఫీ అన్నారు. బుధవారం సచివాలయంలోని ఆర్టీజీఎస్ ను స్విట్జర్లాండ్ రాయబారి, ప్రతినిధులు సందర్శించారు. ఈ సందర్భంగా వారికి ఆర్టీజీస్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ప్రఖర్ జైన్ స్వాగతం పలికి వారికి ఆర్టీజీఎస్ పనితీరు గురించి వివరించారు. ప్రజలకు మెరుగైన సేవలందించాలనే సదాశయంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వినూత్న ఆలోచనల నుంచి ఆర్టీజీఎస్ వ్యవస్థ రూపుదిద్దుకొందన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య ఈ సంస్థ ఒక వారధిలా వ్యవహరిస్తూ ప్రభుత్వ ఫలాలు ప్రజలకు - మిగతా3లో

# మోదీ నిర్ణయానికి తామంతా కట్టుబడి ఉంటాం



- చివరి ఉగ్రవాదిని అంతం చేసేవరకు మోదీ పోరాటం ఆగదు
- పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత్ చేసిన దాడులు గర్వించదగ్గ విషయం
- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

# కామధేనువులాంటి ఆర్డీటీపై దయ చూపండి

### ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ కోసం చర్యలు తీసుకోవాలి

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్‌ను కోరిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ



**(అంకుశం, అమరావతి, మే 7):**
కరువు జిల్లాలకు కామధేనువులాంటి రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ) అందిస్తున్న సేవలు నిలిచిపోకుండా ఎఫ్‌సీఆర్ఏను రెన్యూవల్ చేసేలా చర్యలు తీసుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ బుధవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి ఆర్డీటీకి వివిధ దేశాల నుండి అందే సహాయానికి సంబంధించి రెన్యూవల్ చేయాలని కోరారు. శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థుల తరపున సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ, ఎస్ కె - మిగతా2లో

# చంద్రబాబులా అబద్ధాలు చెప్పలేను



- జిల్లాస్థాయి నుంచి గ్రామస్థాయిలో ఉన్న బూత్ కమిటీల వరకూ ప్రత్యేక దృష్టిపెట్టాలి
- రీజినల్ కో-ఆర్డినేటర్లకు పార్లమెంటు నియోజకవర్గాల పరిశీలకులు సహాయకారులుగా ఉంటారు
- రీజినల్ కో-ఆర్డినేటర్లతో అనుసంధానమై, వారికి కాళ్లు, చేతులుగా పార్లమెంటు పరిశీలకులు పనిచేస్తారు
- నియోజకవర్గాల్లో పార్టీ ఇన్‌ఛార్జిలు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండేలా చూడగలగాలి
- తప్పకుండా మనం అధికారంలోకి వస్తాం..

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి తాడేపల్లి**
మీరంతా సమర్థులని భావించి ఈ బాధ్యతలు అప్పగించడం జరిగిందని.. పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టాలని వైఎస్సార్‌సీపీ పార్లమెంట్ నియోజకవర్గాల పరిశీలకులకు ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సూచించారు. బుధవారం ఆయన వైఎస్సార్‌సీపీ పార్లమెంటు నియోజకవర్గాల పరిశీలకులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జిల్లాస్థాయి నుంచి గ్రామస్థాయిలో ఉన్న బూత్ కమిటీల వరకూ ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. రీజినల్ కో-ఆర్డినేటర్లకు పార్లమెంటు నియోజకవర్గాల పరిశీలకులు సహాయకారులుగా ఉంటారు. రీజినల్ కో-ఆర్డినేటర్లతో అనుసంధానమై, వారికి కాళ్లు, - మిగతా3లో

# కామధేనువులాంటి ఆర్డీటీపై దయ చూపండి

-మొదటిపేజీ తరువాయి

యూనివర్సిటీ పూర్వ విద్యార్థులు కృష్ణయ్య తదితరులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసి వినతిపత్రం అందజేశారు. అందులో పేర్కొన్న అంశాలు ఇలా..

1969లో విన్సెంట్ ఫెర్రర్, అన్నే ఫెర్రర్ దంపతులచే రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డిటి) ఆంధ్ర ప్రదేశ్ లోని అనంతపురం జిల్లాలో స్థాపించబడింది. గ్రామీణ ప్రాంతాల్లోని పేదరికం, వాధలు, అన్యాయాలను నిర్మూలించడానికి, నమాన అవకాశాలు, సంపదను అందరికీ అందించడానికి ఈ సంస్థను ప్రారంభించారు. సంస్థను ఏర్పాటు చేసిన తర్వాత కరువు పీడిత ప్రాంతాల్లో ఫుడ్%-%ఫర్%-%వర్క్' కార్యక్రమాన్ని ప్రారంభించింది. తద్వారా వేలాదిగా బావులు తవ్వటం, లక్షలాది గహాల నిర్మాణం, కుష్ఠ వ్యాధి కేంద్రం స్థాపన వంటి పనులు చేపట్టింది. తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో పలు అభివద్ధి కార్యక్రమాలు, ప్రారంభించి కూలీలను రైతులుగా మార్చడంలో సహాయపడింది. గ్రామీణ సమాజాల్లో పేదరికం, బాధలు, అన్యాయాలను తొలగించి, స్థిరమైన అభివద్ధి ద్వారా నమాజాన్ని సాధికారపరచడం, మహిళలు, పిల్లలు, వైకల్యం ఉన్న వ్యక్తులు, గిరిజన వర్గాల అభివద్ధికోసం ఆరిటి సంస్థ ప్రత్యేక దష్టి సారించింది. విద్య, వైద్యం, గహనిర్మాణం, స్థిరమైన జీవనోపాధి, సాంస్కతిక క్రీడా కార్యక్రమాల ద్వారా పేదల అభ్యున్నతికి తీవ్రంగా కషి చేసింది. గ్రామీణ ప్రాంతాల్లో విద్యా సౌకర్యాలను మెరుగుపరచడానికి మొబైల్ లైబ్రరీలు, ట్యూషన్ న్యూళ్లు ఏర్పాటు చేయడమే కాకుండా స్కాలర్షిప్లను అందిస్తోంది. బత్తలపల్లి, కల్యాణదుర్గం, కనేకల్లలో రెండు సెకండరీ అనుపత్రులు, ఒక ప్రైమరీ హెల్త్కేర్ సెంటర్ స్థాపించింది. రోజువారీ 3,000 మంది పేదవారు ఈ ఆనుపత్రుల సేవలను వినియోగిస్తున్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ఆదాయ ఉత్పత్తి కార్యక్రమాలు, వత్తి శిక్షణలు, మహిళల భద్రత సమానత్వం కోసం కార్యక్రమాలు నిర్వహించింది. వైర్యల్యంతో బాధపడుతున్న వారి కోసం కమ్యూనిటీ బేస్ట్



రిహాబిలిటేషన్ సెక్టర్ స్థాపించి, కత్రిమ అవయవాలు, పునరావాస కేంద్రాలు, ఉపాధి అవకాశాలు అందిస్తున్నది. ఎకాలజీ సెక్టర్ ద్వారా నీటి, నేల పరిరక్షణ, అటవీకరణ, హార్టికల్చర్ ప్రవేశపెట్టింది. వేలాది మంది రైతులకు మైక్రో ఇరిగేషన్ వ్యవస్థలు అందించి, నీటి అదా, ఉ త్పత్తి పెంపు సాధించింది. సౌర ఫలజాల సహాయంతో స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహిస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో గహ నిర్మాణం, రోడ్లు తాగునీటి సౌకర్యాలు కల్పిస్తున్నది. 2013లో ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ కార్పొరేషన్ నుండి గహ నిర్మాణంలో అత్యుత్తమ సేవలకు గుర్తింపు లభించింది. ఫెర్రర్ మరణానంతరం ఆయన కుమారుడు మంటో ఫెర్రర్ పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలలో మన్ననలు పొందారు. రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఒక ఉద్యమంలా సాగింది. 1960లలో అనంతపురంలోని కరువుతో కాలిపోయిన భూములలో రూపుదిద్దుకున్న నిశ్శబ్ద విప్లవం వేలాది గ్రామాల అభివద్ధికి తార్కాణమయ్యింది. భారత ప్రభుత్వం ఇటీవల ఆర్టిటి యొక్క విదేశీ నహకారం నియంత్రణ చట్టం (ఎఫ్సీఆర్ఏ) లైసెన్సు పునరుద్ధరించకుండా నిలుపుదల చేసింది. నమస్యను అత్యవసరంగా పరిష్కరించకపోతే, దశాబ్దాలుగా కొనసాగుతున్న సేవలకు ఆటంకం ఏర్పడే ప్రమాదముంది. కఠిన మానవతా మరియు ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఎఫ్సీఆర్ఏను పునరుద్ధరించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు.

# చంద్రబాబులా అబద్ధాలు చెప్పలేను

-మొదటిపేజీ తరువాయి

చేతులుగా పార్లమెంటు పరిశీలకులు పనిచేస్తారు. నియోజకవర్గాల్లో పార్టీ ఇన్ఛార్జిలు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండేలా చూడగలగాలి. మీరు పరిశీలకుడిగా ఉన్న ఏడు నియోజకవర్గాల్లో ఎంతమందిని ఎమ్మెల్యేలుగా గెలిపిస్తారనేది మీకు పరీక్ష. మీ పనితీరు ఆధారంగా మీకు మంచి మంచి పదవులు వస్తాయి.. తప్పకుండా మనం అధికారంలోకి వస్తాం, అందులో ఎలాంటి సందేహం లేదు.. ఈ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చే అవకాశం లేదు" అని వైఎస్ జగన్ చెప్పారు.

"ప్రజలకిచ్చిన హామీలను పూర్తిగా పారదర్శకంగా అమలు చేసిన మనకే ఇలాంటి పరిస్థితి వచ్చింది. ఇక అబద్ధాలు చెప్పి, మోసాలు చేసిన చంద్రబాబు పరిస్థితి ఎలా ఉంటుంది?. 2014లో కూడా చంద్రబాబు తానిచ్చిన హామీలను అమలు చేయలేదు. మనం పాదయాత్ర చేసి, ప్రజలకు భరోసా ఇచ్చాం. 2019 ఎన్నికల్లో ప్రజా వ్యతిరేకత కొట్టిచ్చినట్టు ఎన్నికల ఫలితాల్లో కనిపించింది. ప్రజావ్యతిరేకతను చీల్చడానికి చంద్రబాబు తన రాజకీయ భాగస్వామిని వేరేగా పోటీచేయించారు. అయినా చంద్రబాబు తన ఓటమిని అడ్డుకోలేకపోయారు. చంద్రబాబు రాకముందు.. మన పథకాల ద్వారా పేదల నోట్లోకి నాలుగు వేళ్లూ వెళ్లేవి. ఇప్పుడు చంద్రబాబు ప్రజలు తింటున్న కంచాన్ని లాగేశాడు" అని వైఎస్ జగన్ మండిపడ్డారు.

"అంతేకాదు తానిచ్చిన హామీలను కూడా చంద్రబాబు అమలు చేయలేదు. రెండు రకాలుగా చంద్రబాబు ప్రజలను మోసం చేశాడు. విద్య, వ్యవసాయం, వైద్య రంగాలు పూర్తిగా నీరు గారిపోయాయి. ఉచిత పంటల బీమా గాలికి ఎగిరిపోయింది. రైతులకు పెట్టుబడి సహాయంగా ఉన్న రైతు భరోసా ఎగిరిపోయింది. అవినీతి విచ్చలవిడిగా జరుగుతోంది. రూపాయికి ఇడ్లీ వస్తుందో లేదో తెలియదు కానీ, అదే రూపాయికి వేల కోట్ల విలువైన భూములు కట్టబెడుతున్నారు. లూలుకు రూ.1500 కోట్ల భూములు కట్టబెట్టారు. మరొకరికి రూ.3వేల కోట్ల భూములు కట్టబెట్టారు.

..రైతులకు ఉచితంగా విద్యుత్ అందించడానికి సెకీతో మనం రూ.2.49లకే విద్యుత్ కొనుగోలు చేశాం. కాని ఇవాళ వీళ్లు రూ.4.60లకు కొనుగోలు చేశారు. సెక్షన్ 108 ప్రకారం ఏపీఆర్సీపీమీద ఒత్తిడి తెచ్చి మరీ అమలు చేయించుకున్నారు. అవినీతి మన కంటికి కనిపిస్తోంది. మట్టి మాఫియా, ఇసుక మాఫియా, పేకాట క్లబ్బులు, బెల్టుషాపులు, ఎమ్మార్పీ ధర కన్నా లిక్కర్ ఎక్కువకు అమ్ముకుంటున్నారు. నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేకు మట్టజెప్పనిదే ఏమీ కావడంలేదు. ఇవన్నీ కంటికి కనిపిస్తున్నాయి. రెడ్బుక్ రాజ్యాంగాన్ని నడుపుతున్నారు. ఒక్కసారి ఓటు వేశాక, ఐదేళ్లపాటు ప్రజలు వేచి చూడాలి. అందుకే ఇప్పుడేమీ చేయలేక ప్రజలు అన్నింటినీ చూస్తున్నారు



..సమయం వచ్చినప్పుడు కచ్చితంగా ప్రజలు కచ్చితంగా తగిన తీర్పు ఇస్తారు. ఇప్పుడు కలియుగం పాలిటిక్స్ నడుస్తున్నాయి. కేసులకు భయపడితే రాజకీయాలు చేయలేం. చంద్రబాబు రాజకీయాలను ఒక దారుణమైన స్థాయికి తీసుకెళ్లారు. రాజకీయాల్లో ఇలాంటి పరిస్థితులు ఉండకూడదని మన ప్రభుత్వంలో చాలా కష్టపడ్డాం. మన పరిపాలనలో చాలామంది నాయకులను కట్టడి చేశాం.

తాడిపత్రిలో మున్సిపల్ ఎన్నికలు జరిగినప్పుడు టీడీపీ స్వల్ప ఆధిక్యత వచ్చింది. వైఎస్సార్సీపీకి 16, టీడీపికి 18 వచ్చాయి. కాని అప్పటి వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి మన పార్టీ వైపునకు ఫలితాన్ని తిప్పుదామని యత్నించారు. ఆ రోజు మన పార్టీ ఎమ్మెల్యే అయిన పెద్దారెడ్డిని గృహనిర్బంధం చేశాం. ఇప్పుడు ఏడాది కాలంగా పెద్దారెడ్డిని తాడిపత్రిలోకి అడుగుపెట్టనీయడంలేదు. కార్యకర్తల ఆస్తులను విధ్వంసం చేస్తున్నారు. ఇప్పుడు పరిస్థితులు చాలా దారుణంగా ఉన్నాయి. చంద్రబాబు రెడ్బుక్ రాజ్యాంగం, కక్ష రాజకీయాలతో రాజకీయ వ్యవస్థ దారుణంగా తయారైంది" అని వైఎస్ జగన్ పేర్కొన్నారు.

"ఈ ప్రభుత్వం చేసిన దుర్మార్గాలు చూసిన తర్వాత నాలో చాలా మార్పు వచ్చింది. కార్యకర్తలకు కచ్చితంగా ప్రాధాన్యత ఉంటుంది. పార్టీలో కష్టపడే ప్రతి ఒక్కరినీ గొప్ప స్థానంలో కూర్చోబెడతాను. ఈ సారి కార్యకర్తలకే మొదటి ప్రాధాన్యత. చంద్రబాబులా అబద్ధాలు చెప్పలేను. ప్రజలకు హామీలు ఇస్తే కచ్చితంగా నెరవేరుస్తాను. కార్యకర్తల్లో ఇప్పటికే మంచి చైతన్యం వచ్చింది. కేడర్ ధైర్యంగా నిలబడింది. రాష్ట్రవ్యాప్తంగా నేను ఎక్కడకు వెళ్లినా పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు, ప్రజలు తరలివస్తున్నారు. రాష్ట్రంలో అరాచక పాలన పట్ల వివిధ రూపాల్లో వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబు పరిపాలన పట్ల తీవ్రమైన ఆగ్రహం ఉంది. రాజకీయాలతో సంబంధం లేనివారినికూడా కక్షలకు గురిచేస్తున్నారు. వచ్చే ఏడాది ప్లీనరీని నిర్వహిద్దాం. బ్రహ్మాండంగా ప్లీనరీని నిర్వహిద్దాం. ..బూత్ కమిటీలు పూర్తయ్యే సరికి పార్టీ నిర్మాణంలో దాదాపుగా 18 లక్షలమంది ఉంటారు. రాష్ట్రంలో ఏ పంటకూ గిట్టుబాటు ధరలేదు, కనీస మద్దతు ధర అందడంలేదు. వైఎస్సార్ ప్రభుత్వం హయాంలో ప్రతి గ్రామ సచివాలయంలో కనీస మద్దతు ధరలతో జాబితాను పెట్టేవాళ్లం. ఎంఎస్పీ కన్నా తక్కువ ధర వస్తే అప్పుడు ప్రభుత్వం జోక్యం చేసుకునేది. పొగాకు విషయంలో కూడా వైఎస్సార్సీపీ ప్రభుత్వం జోక్యంచేసుకునేది. ప్రైవేటు కంపెనీలతో పోటీపడి వేలంలో పాల్గొన్నాం. రైతులను ఆదుకున్నాం. అలాగే ఆయిల్పాం రైతులను ఆదుకున్నాం. తెలంగాణతో సమాన స్థాయిలో ధర వచ్చేలా చూశాం. ఎలాంటి విపత్తులు వచ్చినా రైతులను ముందుగా ఆదుకునే వాళ్లం. ..ధాన్యానానికి ఎంఎస్పీ ఇవ్వడమే కాదు, ఎంఎస్పీకి అదనంగా జీఎల్టీ కూడా ఇచ్చాం. వ్యవసాయరంగంపై ఇంత ఫోకస్ పెట్టిన ప్రభుత్వం మనదైతే, ఏ ఫోకస్ పెట్టని ప్రభుత్వం కూటమి ప్రభుత్వం. పంటలకు నష్టం వస్తే సీజన్ మగిసేలోగా వారికి ఇన్పుట్ సబ్సిడీ ఇచ్చేవాళ్లం. మళ్లీ సీజన్లోగా పరిహారం ఇచ్చేవాళ్లం. క్రమంగా ప్వతకుండా ఇన్సూరెన్స్ ఇచ్చేవాళ్లం. ఇప్పుడు ఏమీ లేవు. క్రమం తప్పకుండా ఐదేళ్లపాటు మనం రైతులకు పెట్టుబడి సహాయం అందించేవాళ్లం" అని వైఎస్ జగన్ గుర్తు చేశారు.

## జూన్ 1 నుంచి విమాన సేవలు

**విశాఖపట్టణం :** ఏపీకి రాజధానిగా అమరావతి ఉంది. అమరావతి పునర్నిర్మాణ పనులు కూడా ప్రారంభమయ్యాయి. మరో మూడేళ్లలో ప్రజా రాజధాని అందుబాటులోకి తెచ్చేందుకు కూటమి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. మరోవైపు విశాఖ నగరాన్ని ఆర్థిక రాజధానిగా తీర్చిదిద్దాలని భావిస్తోంది. అందులో భాగంగా దిగ్గజ పారిశ్రామిక సంస్థలు విశాఖలో పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వస్తున్నాయి. ముఖ్యంగా ఐటీ సంస్థలు పెద్ద ఎత్తున కార్యకలాపాలు ప్రారంభిస్తున్నాయి. ఈ తరుణంలో విజయవాడ నుంచి విశాఖకు రాకపోకలు ఎక్కువగా సాగుతున్నాయి. రోడ్డు మార్గంలో వెళ్లాలంటే సమయం పడుతుంది. రైలు మార్గంలో కూడా జాప్యం జరుగుతోంది. మరోవైపు విజయవాడ నుంచి విశాఖకు నేరుగా విమాన సర్వీసులు లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గత కొద్దిరోజులుగా దీనిపై విమర్శలు వస్తుండడంతో కేంద్ర పౌర విమానయాన శాఖ దృష్టి పెట్టింది. రెండు నగరాలను కలుపుతూ విమాన సర్వీసులు అందుబాటులోకి తెచ్చేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ మేరకు పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కీలక ప్రకటన చేశారు.విజయవాడ నుంచి విశాఖకు వెళ్లాలంటే.. చెన్నై నుంచి వచ్చే ఒకే విమానం అందుబాటులో ఉంది. అందుకే దానికి విపరీతమైన రద్దీ ఉంటుంది. దీంతో చాలామంది హైదరాబాద్ కు వెళ్లి.. అక్కడి నుంచి విశాఖకు చేరుకుంటున్నారు. మొన్న ఆ మధ్యన మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు విమాన సర్వీసులపై ఆవేదన వ్యక్తం చేస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. బిజెపి ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు సైతం దీనిపై ఆవేదన వ్యక్తం చేశారు. పౌర విమానయాన సర్వీసులపై విమర్శలు రావడంతో సంబంధిత శాఖ దృష్టి పెట్టింది. విజయవాడ నుంచి విశాఖకు నేరుగా విమాన సర్వీసులను అందుబాటులోకి తెచ్చేందుకు నిర్ణయించింది. ఈ నిర్ణయం పై విమాన ప్రయాణికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.కొత్త విమాన సర్వీసులపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకీలక ప్రకటన చేశారు. జూన్ 1 నుంచి కొత్త విమాన సర్వీసును ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఇండిగో సంస్థ ఆధ్వర్యంలో నడిచే ఈ విమానం ఉదయం ఏడు గంటల 15 నిమిషాలకు విజయవాడలో బయలుదేరుతుంది. ఎనిమిది గంటల 25 నిమిషాలకు విశాఖ చేరుకుంటుంది. తిరిగి ఉదయం 8 గంటల 45 నిమిషాలకు విశాఖ నుంచి బయలుదేరుతుంది. 9 గంటల 45 నిమిషాలకు విజయవాడ చేరుకుంటుంది. ఈ నూతన విమాన సర్వీసు తో విజయవాడ నుంచి విశాఖ వెళ్లే ప్రయాణికులకు కొంతవరకు రవాణా భారం తగ్గనుంది.ఇప్పటివరకు చెన్నై నుంచి విశాఖ వెళ్లే విమాన సర్వీస్ మాత్రమే అందుబాటులో ఉండేది. చెన్నై నుంచి ఉదయం ఎనిమిది గంటల ఐదు నిమిషాలకు విజయవాడ వచ్చే ఈ విమానం.. 8 గంటల 45 నిమిషాలకు విశాఖ బయలుదేరేది. కానీ చెన్నై నుంచి విమానంలో రద్దీ ఎక్కువగా ఉండేది.

# ఆపరేషన్ సిందూర్

-మొదటిపేజీ తరువాయి

వైరల్గా మారాయి. అయితే దాడులు చేపట్టిన ప్రాంతాలకు సంబంధించిన వివరాలను భారత్ సైన్యం ఇంకా వెల్లడించలేదు. మరోవైపు భారత్లోని శ్రీనగర్, జమ్ము, అమత్సర్, ధర్మశాల, లేహ్ విమానాశ్రయాలను భారత్ మూసివేసినట్లు సమాచారం. మరోవైపు సరిహద్దులోని పూంఛ్, రాజౌరి సెక్టార్లలో పాక్ సైన్యం కాల్పులు ప్రారంభించింది. దీంతో భారత్ సైతం గట్టిగా తిప్పికొడుతోంది. ఎల్వోసీ వెంట ఇరు దేశాల సైనికుల కాల్పులతో ఉద్రిక్త వాతావారణం నెలకొంది. దాడులు జరిగిన ప్రాంతాల్లో మురిడ్కే టెర్రరిస్టు గ్రూప్ లష్కరే తొయిబాకు హెడ్ క్వార్టర్స్గా ఉంది. ఇక పంజాబ్ ప్రావిన్స్లోని బహవల్పూర్లో మసూద్ అజార్ నేతత్వంలోని జైష్ %-%ఎ%-% మహ్మద్ స్థావరం ఉంది. భారత్ దాడులతో పాక్ అప్రమత్తమైంది. లాహెూర్, సియాల్కోట్ ఎయిర్పోర్ట్లను 48 గంటల పాటు మూసివేసింది. భారత్ ప్రతీకార దాడుల చేపట్టిన అనంతరం భారత భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ అమెరికా భద్రతా సలహాదారు మార్కో రూబియోతో మాట్లాడారు. దాడుల సమాచారాన్ని ఆయనకు వివరించారు. దాడుల అనంతరం భారత ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు అప్రమత్తమయ్యాయి. పాక్ నుంచి ఎలాంటి ప్రతిస్పందన ఎదురైనా.. నిలువరించేందుకు సరిహద్దుల వెంట ఎయిర్డిఫెన్స్ వ్యవస్థలు మోహరించాయి.

## ఏపీ ప్రభుత్వానికి అద్భుతమైన ఆలోచన

-మొదటిపేజీ తరువాయి

ఎలాంటి అడ్డంకులు లేకుండా చేరేలా ఈ సంస్థ పనిచేస్తోందన్నారు. ప్రభుత్వ శాఖలు ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసేలా, ప్రజలకు తక్షణ సేవలు అందించేందుకు కావాల్సిన సాంకేతిక తోడ్పాటును ఈ సంస్థ అందజేస్తుందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత మెరుగ్గా అందించడానికి వీలుగా మనమిత్ర పేరిట వాట్సాప్ గవర్నెన్స్ సేవలు అందిస్తోందన్నారు. ప్రభుత్వ సేవల కోసం ప్రజలెవ్వరూ కూడా ప్రభుత్వ కార్యాలయాలకు రావాల్సిన అవసరం లేకుండా కేవలం తమ సెల్ ఫోన్ లోని వాట్సాప్ ద్వారానే ప్రభుత్వ సేవలు పొందే సదుపాయం కల్పిస్తున్నామ న్నారు. ప్రస్తుతం 290 వరకు వివిధ రకాల సేవలు వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా కల్పిస్తున్నా మని, రాబోయే రోజుల్లో వెయ్యి రకాల సేవలు ప్రజలకు వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందిస్తామని వివరించారు. ప్రజలు వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అర్జీలు పెట్టుకునే సదుపాయం కూడా కల్పించామన్నారు. ప్రజలకు సేవలు అందించడమే కాకుండా ఆ సేవలపైన ప్రజల్లో సంతృప్తి చెందారా లేదా అనేది కూడా ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించి వాటికనుగుణంగా ప్రభుత్వ శాఖల పనితీరు మెరుగుపరు స్తున్నామన్నారు. వాతావరణ మార్పులను నిరంతరం పర్యవేక్షించేలా ఆర్టీజీఎస్ లో ప్రత్యేకంగా అవేర్ హబ్ ఏర్పాటు చేసి, వాతావరణం గురించి ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం అందించే ఏర్పాటు చేశామన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెద్ద ఎత్తున వినియోగించుకుని ప్రజలకు మెరుగైన సేవలందించే దిశగా పయనిస్తోందని చెప్పారు. ప్రభుత్వంలోని అన్ని శాఖలు డ్రోన్ సేవలు వినియోగించుకునేలా ప్రభుత్వం చేస్తోందన్నారు. భారదేశానికి ఏపీ డ్రోన్ రాజధానిగా ఎదగాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ప్రజలు డ్రోన్ సేవలను విరివిగా వినియోగించుకునేలా ప్రజలకు ప్రోత్సహిస్తున్నామన్నారు. స్విట్జర్లాండ్ రాయబారి మాయా టిస్సాఫీ మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం పాలనలో, ప్రజలకు మెరుగైన సేవలందించడానికి సాంకేతికతను వినియోగిస్తున్న తీరు ఆదర్శప్రాయమన్నారు. ప్రభుత్వాలకు ఆర్టీజీఎస్ లాంటి ఒక కేంద్రీకృత పర్యవేక్షణ వ్యవస్థ ఎంతో అవసరమని, దేశంలో మిగిలిన రాష్ట్రాలకు ఏపీ ఆదర్శంగా నిలుస్తున్నందుకు తమకెంతో సంతోషంగా ఉందన్నారు.

## మోదీ నిర్ణయానికి తామంతా కట్టుబడి ఉంటాం

**హైదరాబాద్:** పాకిస్థాన్లోని ఉగ్ర స్థావరాలపై భారత్ చేసిన దాడులు గర్వించదగ్గ విషయమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. పహల్గాం ఘటనకు ప్రతీకారం తీర్చుకోవాలని యావత్ దేశం ఎదురుచూసిందని చెప్పారు. ప్రధాని మోదీ నాయకత్వంలో రక్షణ దళాలు దీటుగా పాక్లోని ఉగ్ర స్థావరాలపై దాడి చేసి బుద్ధి చెప్పాయన్నారు. హైదరాబాద్లో నిర్వహించిన మీడియా సమావేశంలో పవన్ మాట్లాడారు. మోదీ నిర్ణయానికి తామంతా కట్టుబడి ఉంటామన్నారు. "పహల్గాంలో హిందువులా?కాదా? అని అడిగి మరీ ఉగ్రవాదులు చంపారు. దేశం మొత్తం పుట్టెడు దుఃఖంలో ఉంది. మోదీ నాయకత్వంలో ఉగ్రవాదంపై యుద్ధం జరుగుతోంది. ఈ సమయంలో ఆయన తీసుకున్న నిర్ణయం పట్ల అందరం గర్వించాలి.. అండగా నిలవాలి. చివరి ఉగ్రవాదిని అంతం చేసేవరకు ఆయన పోరాటం ఆగదు. పాకిస్థాన్కు మద్దతుగా ఆలోచించే నాయకులు తమ వైఖరి మార్చుకోవాలి. భారత సైన్యాన్ని కించపరిచేలా సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకోవాలి" అని పవన్ అన్నారు.

## కర్రెగుట్టల్లో ఎదురు కాల్పులు

-మొదటిపేజీ తరువాయి

కొనసాగుతున్నాయి. ఈ ఆపరేషన్ను డీఆర్జీ, కోబ్రా, సీఆర్పీఎఫ్, ఎస్టీఎఫ్, బస్తర్ ఫైటర్స్, సీఏఎఫ్ బలగాలు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. దీన్ని ఏడీజీ వివేకానంద సిన్హా పర్యవేక్షిస్తున్నారు. సీఆర్పీఎఫ్ ఐజీ రాకేశ్ అగర్వాల్, బస్తర్ రేంజ్ ఐజీ పి.సుందరరాజ్ ఎప్పటికప్పుడు ఆపరేషన్పై ఆరా తీస్తున్నారు. మృతుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది.

**అల్లూరి జిల్లాలో ఎదురుకాల్పులు.. నలుగురు మావోయిస్టులు మృతి**

మరోవైపు, ఏపీలోని అల్లూరి జిల్లా వై.రామవరం, జీకేవీధి మండలాల సరిహద్దుల్లో భద్రతాబలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఈ క్రమంలోనే రెండు ఏకే-47లను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఘటనాస్థలంలో ఇరుపక్షాల మధ్య కాల్పులు కొనసాగుతున్నాయి.

## గిరిజన జాతరకు భారీగా నిధులు

**విజయనగరం :** మన్యం దేవతగా గిరిజనుల దేవతగా పూజలందుకుంటున్న మోదకొండమ్మకు ప్రతి సంవత్సరం మే నెలలో జాతర నిర్వహిస్తారు. ఈ ఏడాది మే 11 నుంచి మూడు రోజుల పాటు జాతర చేయనున్నారు. ఈ మేరకు ఉత్సవ, ఆలయ కమిటీలు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్ర విభజన తర్వాత దీనిని రాష్ట్ర గిరిజన జాతరగా ప్రకటించారు. మొదటి రెండేళ్లు ఏడాదికి 50 లక్షలు చొప్పున నిధులు విడుదల చేశారు. ఆ తర్వాత ఆ లెక్కను కోటికిపెంచారు.మోదకొండమ్మ జాతర ఏటా మే నెలలో రెండో వారంలో నిర్వహించడం ఆనవాయితీ. విశాఖ పట్టణానికి 120 కిలోమీటర్ల దూరంలో పాడేరులో స్వయంభువుగా వెలసింది అమ్మవారు. మోదం అంటే సంతోషం అని అర్థం. గిరుల్లో వెలసిన దేవత కాబట్టి కొండమ్మ అని కలసి...మోదకొండమ్మ అని పూజలందిస్తున్నారు భక్తులు. ఒడిశా కోరాపుట్ జిల్లాలో నందపురం అనే ప్రాంతం కళింగ దేశంలో ఓ రాజ్యంగా ఉండేది. ఆ నందపురాన్ని రాణి మాకలశక్తి, భైరవుడు పాలించేవారు. వీరికి ఏడుగురు కుమార్తెలు, ఓ కొడుకు. వారిలో మొదటి సంతానమే మోదకొండమ్మ. చిన్నప్పటి నుంచీ మహిమలు చూపే మోదకొండమ్మ మహిషాసుర సంహారం సమయంలో ఆదిపరాశక్తికి సహాయపడిందని పురాణాలు చెబుతున్నాయి. మోదకొండమ్మ మేనత్తకు ఏడుగురు కుమారులు ఉండేవారట. దేశిరాజులుగా పిలచే ఆ ఏడుగురిని మోదకొండమ్మ అక్కచెల్లెళ్లు ఏడుగురు వివాహం చేసుకున్నారు. ఆ తర్వాత పాడేరులో పినవేనం అనే రాతి గుహ వద్ద స్వయంభువుగా కొలువుదీరిందనీ...మోదకొండమ్మ చెల్లెళ్లు కూడా వివిధ ప్రాంతాల్లో వెలిశారని కథనం. కొన్నాళ్లక్రితం ఇక్కడ ఏటా ప్రత్యేక పూజలు చేసేవారు. ఓసారి పూజల అనంతరం అంతా వెళ్లిపోయాక మోదకొండమ్మ తన చెల్లెళ్లతో కలసి విందు ఆరగిస్తోందిట. ఆ సమయంలో పూజారి వెనక్కు వెళ్లాడు. అంతదూరం తిరిగి వచ్చిన పూజారిని చూసి మోదకొండమ్మ...తన దర్శనం కోసం ఇంత దూరం ఎవరూ రావొద్దని చెప్పి...ఈ చెంబు పడేచోట తాను కొలువై ఉంటాయనని విసిరిందట. ఆ చెంబు పడిన చోట అమ్మవారి పాదాలు కనిపించడంతో వాటినే ప్రతిష్టించి పూజలు చేస్తున్నారు భక్తులు.ఆ తర్వాత కాలంలో తహసిల్దార్ దాసరిశర్మ అనే భక్తుడి కలలో అమ్మవారు కనిపించడంతో పాడేరులో ఆలయం నిర్మించారని కథనం.ఏడాది మొత్తం విశేష పూజలు నిర్వహించి ఏడాదికోసారి మే నెలలో మూడు రోజుల పాటు వైభవంగా జాతర నిర్వహిస్తారు. ఈ జాతరకు తెలుగు రాష్ట్రాలతోపాటు ఒడిశా, ఛత్తీస్గఢ్ తదితర

# అల్లూరి సీతా రామరాజు స్ఫూర్తి, వారి బాటలో నడవాలి






– జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,

**అంకుశం న్యూస్ అనంతపురం, మే 07:** మన్యం వీరుడు అల్లూరి సీతా రామరాజు స్ఫూర్తి, వారి ఆదర్శ బాటలో మనందరం నడవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, పేర్కొన్నారు.బుధవారం ఉదయం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా చిత్ర పటానికి పూలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, మాట్లాడుతూ.. శ్రీ అల్లూరి సీతారామరాజు గారు ఆంధ్రప్రదేశ్ లో పుట్టడం అందులోనూ మన తెలుగు వాడిగా పుట్టడం మనం గర్వించదగ్గ విషయమని తెలిపారు. గతంలో నేను ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రంపచోడవరం, పార్వతీపురం వివిధ గిరిజన ప్రాంతాలలో పనిచేయడం శ్రీ అల్లూరి సీతారామరాజు గారు తిరిగిన ప్రాంతాలలో సందర్శించడం జరిగిందన్నారు. అల్లూరి సీతారామరాజు గారు 27 సంవత్సరాలు మాత్రమే జీవించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బ్రిటిష్ వారికి విరుద్ధంగా రెండున్నర సంవత్సరాలు బ్రిటిష్ వారు అటవీ ప్రాంతాన్ని దోపిడి చేసి అటవీ సంపదను దోచుకెళ్లే విధంగా చట్టాన్ని రూపొందించుకొని అటవీ సంపదను దోచేసే క్రమంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా గిరిజనుల కు అండగా ఉండి గిరిజనుల హక్కులను సాధించేదుకు కృషి చేశారని, వారు చేసిన విప్లవం స్వాతంత్ర పోరాటానికి కూడా ఒక పెద్ద నాయకుడిగా, విప్లవ వీరుడిగా నిలిచిపోయిన గొప్ప వ్యక్తి అని కొనియాడాడు. మొదటి ప్రపంచ యుద్ధం జరిగే సమయంలో సముద్ర మార్గాన టేకు చెట్లను తీసుకెళ్లేందుకు కష్టంగా ఉన్న తరుణంలో ఎక్కడెక్కడ టేకు చెట్లు, అటవీ సంపదలు ఉన్నాయో ఆ ప్రాంతాలనుగుర్తించి వాటిని యూరప్, పశ్చిమ దేశాలకు రోడ్డు ఇతరత్రా మార్గాలలో తరలించేందుకు బ్రిటిష్ వారి ప్రయత్నంలో భాగంగా మన రాష్ట్రంలో కొన్నిచోట్ల డిపోలలో ఏర్పాటుచేసి మొదటిగా అక్కడ డిపోలకు తరలించేందుకు కొంతమంది అధికారులను నియమించి వారి ద్వారా ఆ డిపోలకు ఎక్కువ మొత్తంలో చెట్లను నరికి తరలించిన అధికారులకు పదోన్నతులు, జీతభత్యాలు పెంచడం తో అధికారులు పోటీపడి గిరి సంపదను దోచుకెళ్లే విధంగా బ్రిటిష్ వారు దోపిడీని మొదలుపెట్టారని, ఆ దోపిడీని అరికట్టేందుకు అల్లూరి సీతారామరాజు లాంటి వీరులు తయారవ్వడం జరిగిందని అన్నారు. గిరిజనులు కొండ ప్రాంతాలలో నివసించే వారిని , చెట్లు, అడవి సంపదను దైవంగా భావిస్తారని తెలిపారు. అల్లూరి సీతారామరాజు గారు పార్వతీపురం నుండి రంపచోడవరం వరకు నడక దారిలో వారి సహచరులతో కలసి పల్లెలలో, గ్రామసభలను ఏర్పాటు చేసి వారి హక్కుల గురించి వారికి తెలియజేసి చైతన్యవంతులు గా తయారు చేసేందుకు కృషి చేశారని, వారు చేసిన పోరాట ఫలితంగా ప్రస్తుత ప్రభుత్వాలు గిరిజనులకు వివిధ రకాల పథకాలను ఫలాలను అందిస్తున్నాయిని తెలిపారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్,డిఆర్ఓ ఏ.మలోల, జిల్లా కలెక్టర్ కార్యాలయం ఏ ఓ అలెగ్జాండర్, జిల్లా టూరిజం అధికారి జయ కుమార్ బాబు, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, ట్రైబల్ స్కూల్ ప్రిన్సిపాల్ పార్వతి అధికారులు అనధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీటిపై ఆంక్షలు విడిస్తే ఉద్యమాలు ఉధృతం చేస్తాం





– 3వ రోజు రిలే దీక్షల్లో.. సిపిఐ కార్యదర్శి జాపర్

**అంకుశం న్యూస్ అనంతపురం మే 7:** గత 55 సంవత్సరాలుగా అనంతపురం జిల్లా బడుగు బలహీన వర్గాల దళిత సంక్షేమమే లక్ష్యంగా అన్ని వర్గాల ప్రజలకు సేవ కార్యక్రమాలు నిర్వహించి పేదల సమస్త గా పేరు ఉన్న రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ఆర్డీటిపై ఆంక్షలు అడ్డంకులు విడిస్తే మరింతగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని సిపిఐజిల్లా కార్యదర్శి జాపర్ పేర్కొన్నారు.ఆర్డీటి ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు మూడవ రోజు రిలే దీక్షలకు టివి రెడ్డి అధ్యక్షతన జరిగాయి. ముఖ్యఅతిథిగా విచ్చేసిన జాపర్ మాట్లాడుతూ..తెలుగు రాష్ట్రాల్లో 21జిల్లాల్లో ఆర్డీటీ సంపూర్ణ సేవలు అందించిన ఆర్డీటీని కేంద్ర ప్రభుత్వం కక్ష్య సాధింపులకు దిగడం దారుణమన్నారు. పేద ప్రజలకు విద్య,వైద్యం ఆమడదూరంలో ఉండేదని జీవించడానికి ఇల్లు లేక పూరేగుడేసేల్లో నివసించే వారికి అన్ని తానై ఆడుకొన్న గొప్ప ఘనత ఆర్డీటీకే దక్కుతుందన్నారు.ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయించడంలో ముఖ్యమంత్రి పాత్ర మొదటిది కావాలన్నారు.మేయర్ వసీం మాట్లాడుతూ.. ఆర్డీటీ విదేశీ నిధులు రాకుండా ఆపేస్తూ అకౌంట్లు సీజ్ చేయడం చూస్తుంటే పథకం ప్రకారం జరుగుతున్న కుట్రగా అర్థమౌతోందన్నారు.అఖిలపక్ష కమిటీ కన్వీనర్ సాకే హరి మాట్లాడుతూ.. పేదరిక రూపురేఖలను లేకుండా చేయడమే ఆర్డీటీ లక్ష్యమన్నారు. అలాగే మహిళలు దివ్యాంగులకు ఎనలేని సేవలు చేస్తూ అభివృద్ధి పరుస్తూ వారిలో మనోధైర్యాన్ని నింపిందన్నారు.మాల మహానాడు ఓబులేసు మాట్లాడుతూ.. విద్య,వైద్యం, ఉపాధి ,క్రీడలు, వ్యవసాయం ఒకటేమిటి సామాజిక రంగాల్లో ముందు వరుసలో నిలిచిందన్నారు.సమతా సైనిక దళ్ జిల్లా అధ్యక్షులు సుగామంచి శ్రీనివాసులు మాట్లాడుతూ.. ఆర్డీటీ FCRA రెన్యువల్ చేసేంతవరకు దశలవారీగా వివిధ రకాలుగా పోరాటాలు చేస్తామన్నారు.తరిమెల రాజు కళాకారుల బృందం ఆర్డీటీ వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ పెర్రర్ సేవలను కీర్తిస్తూ పాడిన పాటలు దీక్ష శిబిరాన్ని ఆలోచింపజేసేలా ఆకట్టుకున్నాయి. సంఘీభావం తెలియజేయడానికి జెడ్పీ వైస్ చైర్మన్ వేదాంతం నాగరత్నమ్మ.డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్ రెడ్డి.చామలూరు రాజగోపాల్.పూర్వపు ఆర్డీటీ ఉద్యోగులు గోవిందప్ప.శివశంకర్.లేప్రసి సంఘం రామ కృష్ణ రెడ్డి.మాజీ ZPTC రామచంద్ర.జై భీమ్ సేన బికేఎస్ ఆనంద్.హరినాథ్ రెడ్డి. జై భీమ్ రామాంజినేయులు.ఆశ్రయ కృష్ణారెడ్డి. చంద్ర చెర్ల హరి.మల్లి పల్లి నారాయణ.పవన్ లింగాల.ఉరుముల రాము.రాజేష్.వసంత కుమార్.సాకే గోవర్ధన్.రామక్రిష్ణ సాకే శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## విప్లవజ్యోతి అల్లూరి సీతారామరాజు

జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి, మే 07 :** మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు విప్లవ జ్యోతి అని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ కొనియాడారు. అల్లూరి వర్ధంతి సందర్భంగా కలెక్టరేట్‌లో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో, అల్లూరి చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జాతికి అల్లూరి చేసిన సేవలను కొనియాడారు., అల్లూరి చేసిన స్వాతంత్ర్య పోరాటం ఎందరో వీరులకు స్ఫూర్తినిచ్చిందని అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో అల్లూరి చరిత్ర ఒక ప్రత్యేక అధ్యాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయ సారథి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి, ఏవో వెంకటనారాయణ, పర్యటక శాఖ అధికారి ప్రతాప్ రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ అధికారి మోహన్ రావు, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ అధికారి సుధాకర్ రెడ్డి, DIPRO, వేలాయుధం, కలెక్టరేట్ అన్ని సెక్షన్ల సిబ్బంది ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్ డి టి సంస్థ ను కాపాడుకుందాం..

దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ....






**అంకుశం న్యూస్ అనంతపురం మే 7:** అనంతపురం జిల్లాలో ఆర్డిటి జిల్లా ప్రజలకు అనేక రకాలుగా సేవలు అందించింది. 1969 నుండి నేటి వరకు అనేక రకాల సేవలు ఉచితంగా అందించింది. వైద్యము. విద్య..పండ్ల తోటలు. పక్కా గృహాలు నిర్మించి. దళిత గిరిజన ఆత్మగౌరవాన్ని కాపాడింది. వికలాంగులకు ప్రత్యేకంగా స్కూలు పాఠశాలను ఏర్పాటు చేసినారు. దివ్యాంగులకు ప్రత్యేకంగా స్కూలు నిర్మించి బ్రెయిన్ లిపి ద్వారా విద్యాబుద్ధులునేర్పిస్తూ వారు నాదుకోవడం జరిగింది. మహిళా సాధికారతను సాధిస్తూ పొదుపు సంఘాలను నిర్మించి ఆర్థిక చేతుల అందించడం జరిగింది. ఈ రకంగా సేవలందించిన ఆర్డిటి సంస్థను ఎఫ్ సి ఆర్ ఏ అకౌంట్ ను రెన్యువల్ చేయాలని ఈరోజు దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో. దామోదర్ సంజీవయ్య భవనము నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో పాల్గొన్నవారు కేపీ నారాయణస్వామి. చిన్న పెద్దన్న ఎంఆర్పిఎస్ నాయకులు. నెరమెట్ల ఎల్లన్న ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్. కొంటె మద్దీ ఓబులేసు ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నగేష్. మీనుగా రామాంజనేయులు ఎస్సీ ఎస్టీ ఫోరమ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. కొర్రపాడు రమణ ఎస్సీ ఎస్టీ జేఏసీ. చిన్న ఆంజనేయులు ఎమ్మార్పీఎస్ నాయకులు. ఈశ్వరయ్య. భాస్కర సిసి ఓబులేసు. రాఘవ.సంజీవులు. చెన్నంపల్లి ఓబులేసు. సత్యమయ్య బళ్లారి ఎర్రిస్వామి ఎస్సీ ఎస్టీ ఫోరం నాయకులు. మండల పకీరప్ప ఎమ్మార్పీఎస్ నాయకులు దిలీపు ఎమ్మార్పీఎస్ నాయకులు. నాగరాజు. కళాకారుల సంఘం అధ్యక్షుడు. కదిరప్ప పుల్లన్న ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు.బుక్స్ నల్లప్ప కొండన్న మనోజ్. కడదరగుంట రామచంద్ర. కిష్టప్ప రమేష్. ఆదిలక్ష్మి. సునీత పోలమ్మ. చంద్ర శేఖర్. నర్సింలు తుమ్మెర్ల ఎమ్మార్పీఎస్ నాయకులు తాడపత్రి రామాంజి. బుగ్గ శివయ్య. మురళి.

## శ్రీరామ్ వారి వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర, దారపనేని



**కనిగిరి మే 7 అంకుశం న్యూస్:** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం పామూరు పట్టణ ప్రముఖ రియల్టర్ , సీఎస్ పురం తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీరామ్ శ్రీనివాసులు సోదరులు శ్రీరామ్ వెంకట్రావు శ్రీమతి ప్రమీల దంపతుల ఏకైక పుత్రుడు చిరంజీవి నవీన్, గుంటూరు జిల్లా వాస్తవ్యులు అడపాల శ్రీనివాసరావు శ్రీమతి ప్రసన్న రాణి దంపతుల కుమార్తె నాగజ్యోతిల వివాహ వేడుకలు బుధవారం పామూరు పట్టణంలోని పువ్వాడి రాధాకృష్ణ కన్వెన్షన్ హాలులో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి, వివాహ శుభాకాంక్షలు తెలిపారు. పామూరు మాజీ సర్పంచ్ కావిటి వెంకటసుబ్బయ్య, తూర్పు కట్టకిందపల్లి మాజీ సర్పంచ్ , నీటి సంఘం చైర్మన్ గురు స్వామి, ఉప్పు గళ్ళ సురేష్, నుచ్చు పొద టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు ఆరెకొండ హరిప్రసాద్, మోపాడు టిడిపి నాయకులు యర సింగ్ రాయుడు శ్రీరామ్ వారి కుటుంబ సభ్యులు, అడపాల వారి కుటుంబ సభ్యులు వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు


## మే 10 11 జరిగే ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలకు తరలిరండి

– గుత్తా హరి సర్వోత్తమ నాయుడు



**అంకుశం న్యూస్ అనంతపురము, మే 7 :** శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డా. కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో మే 10, 11 తేదీల్లో ఏలూరులో జరిగే ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలకు తరలిరావాలని శ్రీశ్రీ కళావేదిక జాతీయ ఉపాధ్యక్షులు, రాష్ట్ర అధ్యక్షులు గుత్తా హరి సర్వోత్తమ నాయుడు పిలుపునిచ్చారు. కార్యక్రమ కన్వీనర్, జాతీయ ప్రధానకార్యదర్శి డాక్టర్ తేలి పార్థసారథి ఆధ్వర్యంలో ఏలూరు లోని శ్రీమహాలక్ష్మి గోపాలస్వామి కళ్యాణమండపంలో ఘనంగా ఏర్పాట్లు సాగాయన్నారు. అంతర్జాతీయ సమన్వయకర్త, జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి ఆర్గనైజర్ గా, జాతీయ అధ్యక్షురాలు జి. ఈశ్వరీ భూషణం కో కన్వీనర్ గా వ్యవహరిస్తున్నారని తెలిపారు. వర్తమాన కవులు, కళాకారులు, రచయితలను ప్రోత్సహించే ఉద్దేశంతో అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో నిరంతర సాహితీ క్రతువు కొనసాగిస్తున్నామన్నారు. ఏలూరులో రెండు రోజులపాటు ప్రపంచ స్థాయిలో తెలుగు సాహితీ సంబరాల్లో ప్రపంచ కవితోత్సవం, తెలుగు సాహిత్య సదస్సు, చర్చాగోష్టి, రంగస్థలం ప్రదర్శనలు, పలు రకాల సంప్రదాయ కళా ప్రదర్శనలు, జానపదం కూచిపూడి, భరతనాట్యం తదితర సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. అమ్మకు వందనం పేరిట పలువురు మహిళా మూర్తులకు మాతృదేవోభవ, ఐడియల్ మదర్ అవార్డులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. పలువురు భాషావేత్తలు, ప్రముఖ కవులు, రచయితలు, కళాకారులకు ప్రతిభా పురస్కారాలు అందజేయనున్నట్లు వివరించారు. తెలుగు భాష, సాహిత్యం, కళలు, సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణలో భాగంగా ఈ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రెండు వేల మందికి పైగా ప్రతినిధులు నమోదు చేసుకున్నారని, పాల్గొన్న వారందరికీ జ్ఞాపిక, శాలువా, ప్రశంసా పత్రం, పూలదండతో ఘనంగా సత్కరించనున్నట్లు చెప్పారు. ఉదయం, రాత్రి అల్పాహారం, మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. ఇదొక సాహిత్య చారిత్రక ఘట్టమని, ప్రపంచ సాహిత్య చరిత్రలో వరుసగా శ్రీశ్రీ కళావేదిక చేస్తున్న నాలుగో వరల్డ్ రికార్డు కార్యక్రమంగా నిలుస్తుందన్నారు. సాహిత్యం వ్యాపారం కాకూడదనే ఉద్దేశంతో, ప్రతిభ ఉండి ప్రోత్సాహం లేని వారందరినీ గుర్తించి ప్రోత్సహించాలనే లక్ష్యంతో శ్రీశ్రీ కళావేదిక పనిచేస్తున్నదన్నారు. ఇప్పటివరకు 147 జాతీయ శతాధిక సమ్మేళనాలు, సాహిత్య సదస్సులు, కళారంగ ప్రదర్శనలు నిర్వహించామన్నారు. ఏలూరులో జరిగే 148వ కార్యక్రమం నాలుగో ప్రపంచ రికార్డు కార్యక్రమంలో నిలుస్తుందని గుత్తా హరి వివరించారు.

## పందలపాక, కొంకుదురు రైతు సేవా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే నల్లమిల్లి



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ మే 07:** ధాన్యం కొనుగోలు విధానంలో క్రింద స్థాయి అధికారుల నిర్లక్ష్యంపై నల్లమిల్లి మండిపాటు ఇటీవల పౌరసరఫరాల శాఖా మంత్రి కలెక్టర్లతో జరిగిన మీటింగ్ లో ధాన్యం కొనుగోలు అంశంలోని లోపాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడిన ఎమ్మెల్యే నల్లమిల్లి ఉన్నతాధికారులను ఒప్పించి అనపర్తి నియోజకవర్గంలో ధాన్యం సక్రమంగా కొనేలా ఏర్పాట్లు చేయించారు. అయితే రైతు సేవాకేంద్రాలలోని ఉద్యోగులు పై అధికారుల మధ్య సమన్వయ లోపం కారణంగా రైతులకు ఇక్కట్లు ఏమాత్రం తగ్గడం లేదని సమాచారం అందడంతో ఆయన బిక్కవోలు మండలం పందలపాక, కొంకుదురు రైతు సేవా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా టార్గెట్లు లేవని రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయకుండా వెనక్కి పంపుతున్న వైనాన్ని గుర్తించి ఉద్యోగులను నిలదీసారు. వారిచ్చిన సమాచారంతో పై అధికారులకు ఫోన్ చేసి ఆగ్రహం వ్యక్తం చేస్తూ రైతు తీసుకువచ్చిన ప్రతీ ధాన్యపు గింజను కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తాను టార్గెట్లు పెంచేలా జెసి మరియు ఇతర పై అధికారులను ఒప్పిస్తుంటే మీ నిర్లక్ష్యం కారణంగా అవి అమలు కావడం లేదని నల్లమిల్లి వారిని హెచ్చరించారు.

# శ్రీ సత్య సాయి విమానాశ్రయంలో మాక్ డ్రిల్





**– పరిశీలించిన జిల్లా కలెక్టర్ చేతన్, జిల్లా ఎస్పీ రత్న**

**అంకుశం ప్రతినిధిపుట్టపర్తి, మే 7:** ఉగ్రవాదులు దాడులు చేపడితే ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టాలి వారిని ఎలా ఎదుర్కోవాలి అనే అంశాలపై భద్రతపరంగా బుధవారం శ్రీ సత్యసాయి విమానాశ్రయంలో పోలీసులు మాక్ డ్రిల్ నిర్వహించారు. కేంద్ర హోంశాఖ ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ చేతన్ ఎస్పీ వి.రత్న పుట్టపర్తి విమానాశ్రయంలో జరిగిన ఈ మాక్ డ్రిల్ ను పరివేక్షించారు. డీఎస్పీలు విజయకుమార్, శ్రీనివాసులు, ఆర్ఐలు మహేష్, వలి ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ నిర్వహించారు. విమానాశ్రయంలో ప్రమాదకరమైన పరిస్థితులు ఏర్పడినప్పుడు, వెంటనే తీసుకోవలసిన జాగ్రత్తలు, సైరన్లు మోగినప్పుడు తక్షణమే ఏమి చేయాలి రక్షణ కోసం ఎలాంటి చర్యలు చేపట్టాలి, అనే విషయాలపై స్పెషల్ పార్టీ పోలీసులు, బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, ఫైర్, హెల్త్ సిబ్బంది వెంటనే చేపట్టే చర్యలు మాక్ డ్రిల్ ద్వారా చూపించారు. దాడులుకు పాల్పడితే ఆ సమయంలో ఎలాంటి భద్రతాపరమైన చర్యలు తీసుకోవాలి, వివిఐపి లకు ఎలాంటి రక్షణ కల్పించాలి ప్రమాదం జరిగిన వెంటనే వారిని అంబులెన్స్ ద్వారా హాస్పిటల్ కు ఎలా తరలించాలి , బాంబులు అమర్చిన ప్రాంతాన్ని డాగ్స్ స్క్వాడ్ ద్వారా గుర్తించి వాటిని ఎలా డిస్పోజల్ చేయాలి అనే విషయాలపై మార్క్ డ్రిల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో , డీఎస్పీలు విజయకుమార్, శ్రీనివాసులు, ఆర్డీవో సువర్ణ, తాసిల్దార్ కళ్యాణ్ ,సిఐలు, సునీత, సురేష్,ఆర్ ఐ లు, మహేష్,వలి, ఎస్బిఎస్ఐ ప్రదీప్ కుమార్, ఎస్ఐలు లింగన్న, కృష్ణమూర్తి ఆర్ఎస్ఐలు వీరన్న, వెంకటేశ్వర్లు,ప్రదీప్ సింగ్, అన్ని శాఖల అధికారులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# టీడీపీ కార్యకర్త కుటుంబానికి రూ.5లక్షలు





**కార్యకర్త మారుతి కుటుంబానికి ఈసాయాన్ని అందించిన పరిటాల శ్రీరామ్**

**టీడీపీ సభ్యత్వం అంటే కుటుంబానికి భరోసా అన్న శ్రీరామ్**

**మంత్రి నారా లోకేష్ ఆలోచన.. దేశంలో అన్ని పార్టీలకు ఆదర్శమన్న శ్రీరామ్**

**అంకుశం న్యూస్ ధర్మవరం మే 7:** ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన ధర్మవరం నియోజకవర్గానికి చెందిన ఒక కార్యకర్త కుటుంబానికి 5లక్షల రూపాయల ఇన్సూరెన్స్ సాయం అందింది. ధర్మవరం రూరల్ మండలం రేగాటిపల్లి పంచాయతీలోని సీతారాంపల్లి గ్రామానికి చెందిన మారుతి జనవరి 11న రోడ్డు ప్రమాదంలో మరణించాడు. మారుతీ గత కొన్నేళ్లుగా తెలుగుదేశం పార్టీలో కొనసాగుతున్నారు. ఆయనకు సభ్యత్వం కూడా ఉంది. కార్యకర్త మృతి చెందిన విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న శ్రీరామ్ మారుతి కుటుంబానికి సభ్యత్వ నమోదు ద్వారా వచ్చే ఇన్సూరెన్స్ అందేలా చొరవ తీసుకున్నారు. తాజాగా ఇందుకు సంబంధించి 5లక్షల రూపాయలు మారుతి సతీమణికి మంజూరైంది. ఈ నేపథ్యంలో బుధవారం పరిటాల శ్రీరామ్ ఈ చెక్కును మారుతి సతీమణికి అందజేశారు. మండల నాయకులు, గ్రామస్థులతో కలసి మారుతి ఇంటికి వెళ్లారు. అక్కడ ఆయన భార్య పిల్లలను పరామర్శించారు. 5లక్షల రూపాయల సాయం అందించడంపై ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. తన భర్త పార్టీలో ఎంతో కష్టపడి పని చేసే వారని.. మా కుటుంబానికి మొత్తం పార్టీ అన్న శ్రీరామ్ అన్న ఎంతో ఇష్టమన్నారు. ఇప్పుడు తన భర్త మరణంలో పార్టీలో ఈ స్థాయిలో సాయం చేస్తుందనుకోలేదని ఆమె అన్నారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో సభ్యత్వం అంటే కుటుంబానికి ఒక భరోసా అన్నారు. కేవలం వంద రూపాయలు కడితే 2లక్షల రూపాయల సాయం అందేదని.. ఇప్పుడు దానిని 5లక్షలకు పెంచారన్నారు. ఒక రాజకీయ పార్టీలో కార్యకర్తలకు ఇన్సూరెన్స్ చేయించాలని నారా లోకేష్ చేసిన ఆలోచన ఇప్పుడు ఎన్నో కుటుంబాలను ఆదుకుంటోందన్నారు. దేశంలో అన్ని పార్టీలకు తెలుగుదేశం పార్టీని ఒక ఆదర్శంగా మార్చిన ఘనత నారా లోకేష్ కే దక్కుతుందన్నారు. చనిపోయిన మారుతి కుటుంబానికి పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందని పరిటాల శ్రీరామ్ స్పష్టం చేశారు...

## అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) ద్వారా

# రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్లో పటిష్ట భద్రత







**– : ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టండి**

**– : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,**

**– : ముఖ్యమంత్రి పర్యటించనున్న ప్రదేశాలలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలి**

**– : జిల్లా ఎస్పీ పి.జగదీష్**

**అనంతపురం, మే 07 :** అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లాలో పర్యటించే ప్రాంతాలలో అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) ద్వారా పటిష్ట భద్రత చర్యలు చేపట్టారు. ఈనెల 09వ తేదీన ముఖ్యమంత్రి ఉరవకొండ నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం ఛాయాపురం గ్రామంలో హంద్రీనీవా సుజల స్రవంతి ( హెచ్ఎన్ఎస్ఎస్) కాలువ వెడల్పు పనులను పరిశీలించేందుకు విచ్చేయనున్నారు. ఈనేపథ్యంలో బుధవారం ఛాయపురం గ్రామ పరిసరాలలో పర్యటించే ప్రదేశాలలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, , జిల్లా ఎస్పీ పి.జగదీష్, మరియు ఎస్.ఎస్.జి ఆఫీసర్స్ కలిసి అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) నిర్వహించి అన్ని భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కాన్వాయ్ కి సంబంధించిన రూట్ ను పరిశీలించారు. హెలిప్యాడ్, హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ వెడల్పు పనుల ప్రదేశాలు, సభా వేదిక ప్రదేశాన్ని మరియు చుట్టూ ఉన్న ప్రాంతాన్ని, పార్కింగ్ స్థలాలు వద్ద బందోబస్తు మరియు భద్రత ఏర్పాట్లను సమీక్షించి అధికారులకు జిల్లా కలెక్టర్, ఎస్పీలు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. హెలిప్యాడ్ ను వెంటనే సిద్ధం చేయాలని, మార్కింగ్ ఇవ్వాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేపట్టాలని, అంబులెన్స్, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలన్నారు. హెలిప్యాడ్ వద్ద హెచ్ఎన్ఎస్ఎస్ అధికారులతో రాష్ట్ర ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించేందుకు అవసరమైన గదిని ఏర్పాటు చేయాలన్నారు. హెచ్ఎన్ఎస్ఎస్ కాలువలో గురువారం మధ్యాహ్నంలోగా పనులన్నీ పూర్తి అయి సిద్ధంగా ఉండాలన్నారు. కాలువ వెడల్పు చేస్తే ఎలా ఉంటుంది, పనులు చేయకముందు ఎలా ఉంటుంది అనేది స్పష్టంగా తెలిసేలా పనులు చేయాలన్నారు. కాలువలో నీరు ఉండరాదని, చాలా వేగంగా పనులు పూర్తి చేయాలన్నారు. ప్రజావేదిక వద్ద ఏర్పాట్లను పూర్తిచేయాలని, సభలోకి విఐపిలు, ప్రజలు వచ్చిపోయేందుకు అవసరమైన దారులను ఏర్పాటు చేయాలన్నారు. ప్రజావేదిక వద్ద కంప చెట్లను తొలగించాలన్నారు. హెలిప్యాడ్, సభా వేదిక, తదితర ప్రాంతాలో ఏఎస్ఎల్(అడ్వాన్సుడ్ సెక్యూరిటీ లైయిజన్) నిర్వహించి అధికారులు చేపట్టవలసిన ముందస్తు ఏర్పాట్లు, భద్రతా చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి.జగదీష్, మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటించనున్న ప్రదేశాలలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు ఉండాలన్నారు.

– ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, సిఎంఓ కార్యాలయం అధికారులు దినేష్, ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ అధికారులు (ఐ.ఎస్.డబ్ల్యూ.ఓ), ఏఎస్పి రమణమూర్తి, అనంతపురం ఆర్డీవో కేశవ నాయుడు, గుంతకల్ ఆర్డీవో శ్రీనివాసరెడ్డి, కళ్యాణదుర్గం ఆర్డీవో వసంత బాబు, హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ రాజా స్వరూప్ కుమార్, ఆర్.అండ్.బి ఎస్ఈ రాజగోపాల్, మార్కెటింగ్ ఎడి సత్యనారాయణచౌదరి, సర్వే ఏడి రూప్ల నాయక్, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


# ప్రభుత్వ బడి పిల్లలు మట్టిలో మాణిక్యాలు

**– కార్పొరేట్ కు ధీటుగా ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఫలితాలు**

**– నీట్ లో ఉచిత కోచింగ్ సెంటర్లను ఈ ఏడాది నుంచి 10 కి పెంచుతాం**

**– విద్యార్థుల ఉత్తమ ప్రతిభకు గుర్తింపే నగదు పురస్కారాలు**

**– మంత్రులు డోలా బాల వీరాంజనేయ స్వామి, గుమ్మిడి సంధ్యారాణి**



**(అంకుశం, విజయవాడ, మే 7):** విద్యార్థుల ప్రతిభకు పట్టం కట్టి వారిలో స్ఫూర్తి నింపేందుకు ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపడుతున్నా మని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో బుధవారం ఏర్పాటు చేసిన పదవ తరగతి, ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన సాంఘిక సంక్షేమ, గిరిజన గురుకులాలు, వసతి గృహాల విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందించే కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి, గిరిజన సంక్షేమం మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి లు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ పదవ తరగతి, ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన సాంఘిక సంక్షేమ, గిరిజన గురుకులాలు, వసతి గృహాల విద్యార్థులకు ప్రశంసా పత్రాలు నగదు ప్రోత్సాహకాలు అందించటం ఇదే తొలిసారన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఫలితాలు రావలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యం అన్నారు. పేద విద్యార్థుల పట్ల ముఖ్యమంత్రి, మానవవనరు ల శాఖా మంత్రి నారా లోకేశ్ లు పత్యేక శ్రద్ధ తీసుకుని విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో మరమ్మతులు, తదిర మౌలిక ఏర్పాట్లు కొరకు రూ. 143 కోట్లు ఖర్చుచేసామ న్నారు. నీట్ లో ఉచిత కోచింగ్ సెంటర్లను ఈ ఏడాది నుంచి 10 కి పెంచుతున్నామన్నారు. తద్వారా ఎక్కువ మంది ఐఐటీ, నీట్ తదితర విద్యా సంస్థల్లో ఎక్కువ సీట్లు దక్కే అవకాశం ఉందన్నారు. ప్రతిభ ఎవరి సొంతం కాదని, సాంఘిక సంక్షేమ, గిరిజన గురుకులా లు, వసతి గృహాల విద్యార్థుల వల్ల ఆయా సంస్థలకు మంచి పేరు వచ్చిందన్నారు. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకాన్ని పునరుద్ధరించేం దుకు చర్యలు తీసుకున్నామ న్నారు. సీనియర్ ఇంటర్ లో 94 శాతం మార్కులు రావడం విద్యార్థుల, అధ్యాపకులు కృషికి నిదర్శనమన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు రెండు నెలలకు ఒకసారి కాస్మోటిక్ కిట్స్, నాణ్యమైన బియ్యంతో భోజనం అందిస్తామన్నారు. గురుకులాల్లో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక వైద్యుల్ని నియమిస్తామ న్నారు. సంరక్షకులు లేని విద్యార్థులకు వేసవి సెలవుల్లోనూ హాస్టళ్లలో వసతి కల్పిస్తున్నామన్నారు. విద్యలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపట్ల టీచర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. వచ్చే ఏడాది గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా అధ్యాపకు లు కృషి చేయాలన్నారు. విద్య ఆవశ్యకతను గుర్తించి మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీ రామారావు గురుకుల విద్యా వ్యవస్థను తీసుకొచ్చారన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివే విద్యార్థులను మంచి పౌరులు గా తీర్చిదిద్దాల్సిన ఆవశ్యకత మనందరిపైన ఉందన్నారు. ఈ అవకాశాలను ఉపయోగించుకుని ఉన్నత స్థితికి చేరుకోవాలని మంత్రి తెలిపారు. గిరిజన సంక్షేమం మరియు మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు వర్ధంతి రోజున గిరిజన విద్యార్థులకు అవార్డులు ఇవ్వడం నా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 315 మంది పదవ తరగతి, ఇంటర్మీడియెట్ లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు మెమొంటో, సర్టిఫికెట్స్ అందించటం జరిగిందన్నారు. ఇందులో 34 మంది మెరిట్ విద్యార్థులకు నగదు పురస్కారాలను అందించామన్నారు. ప్రతిభకు పట్టం కట్టే విధంగా మెరిట్ విద్యార్థులకు నగర పురస్కారం అందించడం జరిగిందన్నారు. మొదటి ప్రైజ్ 20,000 ల నగదు బహుమతి, రెండో ప్రైజ్ రూ. 15,000 ల నగదు బహుమతి, మూడో ప్రైజ్ రూ. 10,000 ల నగదు బహుమతి అందించడం జరిగిందన్నారు. అదే విధంగా ఉత్తమ సేవలు అందించిన సాంఘిక సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖలకు చెందిన 36 మంది ఉద్యోగులు, టీచర్స్ ను మంత్రులు సత్కరించడం జరిగింది. గిరిజన విద్యార్థులు రాష్ట్ర వ్యాప్తంగా తన ప్రతిభను చాటుతూ, అత్యుత్తమ ఫలితాలను సాధించడం ఎంతో గర్వకారణమన్నారు. విద్యకు ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం అందిస్తున్న మౌలిక వసతులు, ఆర్థిక సహాయంతో గిరిజన విద్యార్థులు నూతన శిఖరాలను అధిరోహిస్తున్నా రన్నారు. మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో గురుకుల పాఠశాలల స్థాపనకు శ్రీకారం చుట్టారన్నారు. ఆయనే తొలిసారిగా గురుకుల పాఠశాలల అభివృద్ధికి పునాది వేశారు. గిరిజన పిల్లల భవిష్యత్తును వెలుగులోకి తేవాలన్న సంకల్పంతో ఆయా విద్యా సంస్థలకు ప్రాధాన్యత ఇచ్చారన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు గిరిజన విద్యాభివృద్ధికి మరింత ఊతం ఇస్తూ ముందుకు తీసుకెళ్తున్నారు. సాంఘిక సంక్షేమ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధి, ఆధునిక భవనాల నిర్మాణం, డిజిటల్ విద్యా సదుపాయాల కల్పన వంటి కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 551 ఆశ్రమ పాఠశాలలు, 1958 గిరిజన ప్రాథమిక పాఠశాలలు, 199 రెసిడెన్షియల్ పాఠశాలల్లో 2,36,410 మంది విద్యార్థులు చదువుతున్నారన్నారు. విద్యార్థులకు కాస్మెటిక్స్, బెడ్డింగ్ మెటీరియల్, ప్లేట్, గ్లాస్, స్టేషనరీ లాంటి అన్ని వస్తువులు ప్రభుత్వమే అందజేస్తుందన్నారు. 1,25,976 మంది విద్యార్థులు పోస్టు మెట్రిక్ స్కాలర్షిప్ పొందుతుండగా, ఈ సంవత్సరానికి ట్యూషన్ ఫీజు రీయింబర్స్ మెంట్ కింద రూ. 81.29 కోట్లు, మెయింట్ నెన్స్ ఫీజు కింద రూ. 7.75 కోట్లు విద్యార్థుల ఖాతాల్లో జమ చేశామన్నారు. ఈ ఏడాది పదవ తరగతి పరీక్షల్లో ఆశ్రమ పాఠశాలల విద్యార్థుల్లో 6,722 మంది, గురుకులాల్లో 3,766 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. ఆశ్రమ పాఠశాలల్లో 44, గురుకులాల్లో 12 పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణత నమోదు చేశాయన్నారు. ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం పరీక్షకు 4,317 మంది హాజరైతే 3,958 మంది ఉత్తీర్ణత సాధించారని, గురుకులాల్లో ఉత్తీర్ణత శాతం 91% కాగా ఇది రాష్ట్ర సగటు 83% కంటే అధికమన్నారు. ఐఐటీ, నీట్ వంటి అత్యున్నత స్థాయి విద్యా సంస్థల్లో ప్రవేశాల కోసం ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామన్నారు. ఈ సంవత్సరం 93 మంది విద్యార్థుల్లో 81 మంది ఐఐటీ అడ్వాన్స్ కు అర్హత సాధించగా, 25 మంది ఐఐటీ, 50 మంది నీట్ లలో ప్రవేశం పొందే అవకాశాలున్నా యన్నారు. ఇది మన గిరిజన విద్యార్థుల ప్రతిభకు నిదర్శనంగా నిలుస్తుందన్నా రు. సాంఘిక సంక్షేమం మరియు గిరిజన సంక్షేమ శాఖ ల ముఖ్య కార్యదర్శి ఎంఎం నాయక్ మాట్లాడుతూ ప్రతిభ గల విద్యార్థులను సన్మానించటం చాలా సంతోషంగా ఉంటుందన్నారు. విద్యార్థులకు ఈ వయస్సులో వచ్చిన అవార్డులు జీవితాంతం గుర్తుంటాయన్నారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి వి. ప్రసన్న వెంకటేష్, సంచాలకులు లావణ్య వేణి, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి జి. గౌతమి, సంచాలకులు ఎస్. భార్గవి, విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకులు, వార్డెన్లు, తదితరలు పాల్గొన్నారు.